# క్రై ⊕ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 112 శుక్రవారం 30-01-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రై ⊕ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## జోరందుకున్న నామినేషన్ల ప్రక్రియ...





- నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్...
- బలపరిచిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: –

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి రత్నమాల ఆనంద్ కుమార్ గురువారం కల్వకుర్తి పట్టణంలో మున్సిపాలిటీ కార్యాలయం లో నామినేషన్ వేయడానికి భారీ ఎత్తున ర్యాలీగా వచ్చారు. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిని బలపరచడానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్నికల నీ నియమవాలి ప్రకారం నామినేషన్ పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా సమర్పించారు. పలు వార్డు మెంబర్ల పత్రాలను ఎమ్మెల్యే సమక్షంలో నామినేషన్ వేశారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలో గల ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో భారీ ఎత్తున టిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ అభ్యర్థి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలో గల 22 వార్డులకు సంబంధించి కౌన్సిలర్లను కొంతమందిని ప్రకటించారు. మిగతా వారిని ఈరోజు లేదా రేపు ప్రకటిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మేము ప్రకటించిన అభ్యర్థులను భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ మెజార్టీతో గెలిపించాలి అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడారు. అలాగే కల్వకుర్తి అభివృద్ధికి 73 కోట్ల రూపాయలు వీక్షించి అభివృద్ధి చేయించడం జరిగిందని. అలాగే 15 కోట్లు పెట్టి రోడ్లు మోడీ కాల్వలను తదితర వంటి అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయడంతో పాటు అభివృద్ధి చేయడం మీరు అందరూ చూస్తున్నారు అని నిధులు తేవడంలో కల్వకుర్తి నియోజకవర్గానికి తప్ప మిగతా నియోజకవర్గాలకు ఇంత బడ్జెట్ కానీ నిధుల కోసం కోట్ల రూపాయలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి అని అదేవిధంగా మన పట్టణ మన గ్రామ వ్యక్తి కాబట్టి కల్వకుర్తి పట్టణానికి అభివృద్ధికి ముఖ్యమంత్రి పాత్ర గొప్పది అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కొనియాడారు. కల్వకుర్తి నియోజకవర్గానికి భారీ ఎత్తున పథకాలు సంక్షేమాలు కోట్ల రూపాయలు రావడం అంటే ఒక ఎమ్మెల్యే గా నేను ఇప్పటివరకు గతంలో చేయని ఏ ఎమ్మెల్యే చేయని పనిని నేను నేరుగా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి నిధులు తీసుకురావడానికి నీళ్లు తీసుకురావడానికి ముఖ్య పాత్ర వహించడం జరిగిందని. అభివృద్ధిని మీరు దృష్టిలో పెట్టుకొని మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ కు అభ్యర్థులుగా నిల్చున్న వ్యక్తులను మీరందరూ ఆశీర్వదించాలని భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి మన కల్వకుర్తి ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణంలోని చైర్మన్ అభ్యర్థి ఆనంద్ కుమార్. రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్. మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్. వైస్ చైర్మన్ రమాకాంత్ రెడ్డి. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిషన్ నెంబర్ జిల్లెల్ల రాములు. జిల్లెల్ల సర్పంచ్ రవి. కల్వకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మైనార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ ప్రిపరేషన్‌కు లక్ష సాయం..




యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలో పాసవ్వాలని లక్షలాది మంది నిరుద్యోగులు కలలు కంటారు. అయితే, అతికొద్ది మంది మాత్రమే ఆ కలను సాకారం చేసుకోగలుగుతారు. సివిల్స్ సన్నద్ధతకు ఖర్చు ఎక్కువ కావడంతో పేద కుటుంబాలకు చెందిన అభ్యర్థులు తమ కోరికను తీర్చుకోలేకపోతున్నారు. అలాంటి అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం అమలు చేస్తోంది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ పథకానికి అవసరమైన నిధులను భరిస్తోంది. పూర్తి వివరాలు.. సివిల్ సర్వీసెస్ ఉద్యోగం సాధించాలని లక్షలాది మంది నిరుద్యోగులు కలలు కంటారు. కానీ, వారిలో సగం మంది యూపీఎస్సీ పరీక్షలు కూడా రాయలేకపోతుంటారు. సివిల్ సర్వీసెస్‌కు సన్నద్ధమయ్యేందుకు అయ్యే ఖర్చును భరించే స్తోమత లేక ఏటా వేలాది మంది తమ కోరికను చంపుకుంటారు. పేదరికం వల్ల ఏ ఒక్కరూ సివిల్ సర్వీసెస్ కోరికను చంపుకోవద్దనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథకం 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం'. (ఖూూజ) సివిల్స్ ప్రిలిమ్స్ క్వాలిఫై అయి మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థుల శిక్షణ కోసం రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా రూ. 1 లక్ష అందిస్తారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన అభ్యర్థులకు మరో లక్ష రూపాయల సాయం అందిస్తారు. సింగరేణి కాలరీస్ సంస్థ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) నిధుల నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ముఖ్య వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకోండి..

### రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం అంటే ఏమిటి?

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష కోసం శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు సాయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం'. సివిల్స్ పరీక్షల్లో ప్రిలిమ్స్ క్వాలిఫై అయి మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థుల శిక్షణ కోసం రూ.1 లక్ష అందిస్తారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2024 జూలై 20న ఈ పథకాన్ని ప్రారంభించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ పథకానికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.

## ఉద్యమనేత కెసిఆర్ ను ముట్టుకుంటే రాష్ట్ర అగ్నిగుండమే..

- గాంధీ అహింస సిద్ధాంతంతో రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసిఆర్
- రాష్ట్రంలో తుగ్లక్ హిట్లర్ కలగలిపిన పాలన



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 29 ( జిల్లా బ్యూరో ) 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి గాంధీజీ అహింస సిద్ధాంతంతో సబ్బండ వర్గాలను ఏకతాటిపై నడిపించి అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కెసిఆర్ ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. గురువారం కేసిఆర్ కు సీట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ కోదాడ ప్రధాన రహదారిపై నెలకొన్న గాంధీ విగ్రహానికి ముఖ్య నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు..


2 లో


## ఆ జిల్లా కలెక్టర్ షాకింగ్ నిర్ణయం..

మున్సిపల్ ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఆర్మూర్ జెడ్పీ మహిళా హైస్కూల్ హెడ్మాస్టర్ వనజా రెడ్డి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆర్మూర్‌లోని 4, 5, 6 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు పొందిన ఆమె.. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యారు. దీనిని తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, కఠిన చర్యలకు ఆదేశించడంతో జిల్లా విద్యాశాఖాధికారి ఆమెను సస్పెండ్ చేశారు. మరోవైపు.. బాన్సువాడలో నామినేషన్ల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ నెల 30 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని.. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా లేదా విధుల్లో అలసత్వం వహించినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిన ఆర్మూర్ జెడ్పీ మహిళా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వనజా రెడ్డిపై వేటు పడింది.


2 లో


## ఐదవ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ గా కందుల చంద్రశేఖర్ నామినేషన్ దాఖలు



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 29 ( జిల్లా బ్యూరో )

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డుకు బిఆర్ఎస్ కౌన్సిలర్ గా కందుల చంద్రశేఖర్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు అంతకంటే ముందు పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఐదోవ వార్డు ను అభివృద్ధి , ప్రజలకుసేవ చేసేందుకు ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నానని పెద్ద మనసుతో ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రార్థిస్తున్నానై తెలిపారు ఐదోవ వార్డులో అనేక మౌలిక సదుపాయాల విద్యుత్ వీధిదీపాలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ , సీసీరోడ్లు, వార్డు పరిశుభ్రత పరిష్కారానికి అధికారుల సహాయ సహకారాలతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదోవ వార్డు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 19వ వార్డు కౌన్సిలర్ గా కొల్లా ప్రసన్న లక్ష్మి, కోటిరెడ్డి నామినేషన్ దాఖలు



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 29 ( జిల్లా బ్యూరో)

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పరిధిలోని 19వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా కొల్లా ప్రసన్న లక్ష్మి కోటిరెడ్డి గురువారం అభిమానుల మధ్య మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి మాట్లాడుతూ 19 వ వార్డు ను అభివృద్ధి , ప్రజలకుసేవ చేసేందుకు ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నానని పెద్ద మనసుతో ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. 19 వ వార్డులో అనేక మౌలిక సదుపాయాల విద్యుత్ వీధిదీపాలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ , సీసీరోడ్లు, వార్డు పరిశుభ్రత పరిష్కారానికి అధికారుల సహాయ సహకారాలతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోల్లా కోటిరెడ్డి,టి. వీరబాబు, బి.రాజు నాయక్, ఎం బ్రహ్మారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాగమల్లేశ్వర్ రెడ్డి 19 వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వేదికగా భారత్-అమెరికా 'ట్రస్ట్' సదస్సు..




హైదరాబాద్ వేదికగా జరిగిన 'యూఎస్-ఇండియా ట్రస్ట్' సదస్సు భారత్-అమెరికా దేశాల మధ్య సాంకేతిక సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. కృత్రిమ మేధ (AI), సైబర్ సెక్యూరిటీ రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది. 2025లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ప్రారంభించిన ఈ ఇనిషియేటివ్ ద్వారా సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్ వంటి కీలక రంగాల్లో విద్యాసంస్థలు, పరిశ్రమలు కలిసి పనిచేయనున్నాయి. అమెరికా జాతీయ భద్రతను కాపాడుతూనే.. భారత ఆర్థిక అవకాశాలను విస్తరించడం ఈ భాగస్వామ్య ప్రధాన ఉద్దేశం. టెక్నాలజీ రంగంలో ప్రపంచ అగ్రదేశాలైన భారత్, అమెరికాల మధ్య సంబంధాలు సరికొత్త శిఖరాలకు చేరుకున్నాయి. హైదరాబాద్ వేదికగా జరిగిన ఒక చారిత్రాత్మక సదస్సులో రెండు దేశాల మధ్య 'యూఎస్-ఇండియా ట్రస్ట్' ఇనిషియేటివ్‌ను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించాయి. కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యంత కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో జరిగిన ఈ సదస్సులో ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రముఖ విద్యావేత్తలు, పారిశ్రామిక దిగ్గజాలు పాల్గొని తమ ఆలోచనలను పంచుకున్నారు.


2 లో


## నాబార్డ్ సహకారంతో ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో డైరీ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంస్థ ఏర్పాటు



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు జనవరి 29 నియోజకవర్గ ప్రతినిధి సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం

చిలుకూరు మండలంలో నాబార్డు సహకారంతోనే ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో భానుపూరి డైరీ రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంస్థను ఏర్పాటు చేసినట్లుగా నాబార్డ్ డిడియం, రవీందర్ నాయక్ తెలిపారు. ఈ డైరీ ఎఫ్పిఒ లో పాల ఉత్పత్తిదారులు సభ్యులుగా చేరి దీన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరినారు. ఈ డైరీ ఎఫ్ఈఓ ద్వారా డైరీ ఉత్పత్తిదారులకు అన్ని విధాల సహకారం అందుతుందని తెలియజేసినారు. పాలను వివిధ రూపాలలో వాల్యూ ఎడిషన్ చేయడం ద్వారా రైతులు పడతారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి వీరారెడ్డి, పాల్గొని పాడి రైతులంతా సమ్మక్యంగా ఉండి ఎఫ్ఈఓ లో సభ్యులుగా చేరి వీటి వనరులను ఉపయోగించుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ వాడపల్లి రమేష్ మాట్లాడుతూ ఎఫ్ఈఓ లో పాడు రైతులు అందరూ సభ్యులుగా చేరి లబ్ధి పొందాలని కోరడం జరిగింది. నంద్యాల అఖిల్ రెడ్డి ఎఫ్ఈఓ డైరెక్టర్లు రాము నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ సీరియస్..

హైదరాబాద్‌లో నిబంధనలు ఉల్లంఘించిన వాణిజ్య సముదాయాలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లోని నీరూస్ షోరూంలో అనుమతి లేని రూఫ్ షెడ్లు, సెల్లార్లలో నిబంధనలకు విరుద్ధంగా వస్త్రాల నిల్వను గుర్తించిన కమిషనర్ ఏవీ రంగనాథ్ దానిని సీజ్ చేయాలని ఆదేశించారు. అలాగే.. నాంపల్లిలో ఫైర్ సేఫ్టీ పాటించని ఫర్నీచర్ షోరూంను కూడా అధికారులు మూసివేయించారు. ఈ భవనాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, 'ఫైర్ అన్‌సేఫ్' బోర్డులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగరంలో అక్రమ కట్టడాలతో పాటు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన వాణిజ్య సముదాయాలపై హైడ్రా తన పంజా విసిరింది. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న భవనాలపై అధికారులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా అగ్నిమాపక భద్రత పాటించని సంస్థలపై కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో కఠిన చర్యలు తీసుకుంటున్నారు.


2 లో

## ఉద్యమనేత కెసిఆర్ ను ముట్టుకుంటే రాష్ట్ర అగ్నిగుండమే..

- గాంధీ అహింస సిద్ధాంతంతో రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసీఆర్
- రాష్ట్రంలో తుగ్లక్ హిట్లర్ కలగలిపిన పాలన



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 29 ( జిల్లా బ్యూరో )

14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి గాంధీజీ అహింస సిద్ధాంతంతో సబ్బండ వర్గాలను ఏకతాటిపై నడిపించి అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కెసిఆర్ ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. గురువారం కేసిఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ కోదాడ ప్రధాన రహదారిపై నెలకొన్న గాంధీ విగ్రహానికి ముఖ్య నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అన్నివర్గాలకు తరతమ భేదాలు లేకుండా సామాజిక న్యాయం జరగాలనే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే అందుకు భిన్నంగా గాంధీ వారసులమని చెప్పుకునే సోనియమ్మ రాహుల్ గాంధీ నేతృత్వంలోని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని విమర్శించారు. తుగ్లక్ హిట్లర్ లక్షణాలు కలగలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉందన్నారు. నడిరోడ్డు పైన హత్యలు, వేలకోట్ల స్కాములు, దొడ్డి దారిన అవినీతి సంపాదనలతో రాష్ట్రం అన్ని రంగాలలో దివాలా తీసిందని విమర్శించారు.. సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసి దిక్కు తోచని స్థితిలో ఉద్యమనేత కేసీఆర్ లక్ష్యంగా చేసుకొని మానసికంగా గురి చేసే కుట్రలో భాగమే సిట్ నోటీసులు అన్నారు.. ఇటువంటి తాటాకు చప్పుళ్ళకు కేసీఆర్ బెదరడని తన ఉద్యమ కాలంలో ఇలాంటి సంఘటనలు ఎన్నింటినో చవి చూశారని పేర్కొన్నారు.. ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు ఏర్పడిన వివక్షతను. నీళ్లు నిధులు నియామకాలలో చేస్తున్న దోకాను ఎండ కట్టడంతో పాటు వలసలను అరికట్టేందుకు అవిశ్రాంత పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన జాతిపిత కెసిఆర్ అని కొనియాడారు.. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా రూపుదిద్దుతుందన్నారు.. అలాంటి ఉద్యమ నేతకు అధికారులను తొత్తులుగా చేసుకొని సిట్ తో నోటీసులు ఇప్పించినంత మాత్రాన ఎవరు భయపడరని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయుం సుంకర అజయ్ కుమార్ శెట్టి సురేష్ చింతలనాగేశ్వరరావు కర్ల సుందర్ బాబు గొర్రె రాజేష్ బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

**పోలీసుల నోటీసులకు జవాబిచ్చిన మాజీ ఎమ్మెల్యే**

దళిత బిడ్డ రాజేష్, హత్యను నిరసిస్తూ ఈనెల 24న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలో నిర్వహించిన చలో కోదాడ టిఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీని నిబంధనలకు విరుద్ధంగా జరిపారని పోలీసులు ఇచ్చిన నోటీసులకు గురువారం మాజీ ఎమ్మెల్యే బొల్లం ముఖ్య నాయకులతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్లో సమాధానమిచ్చారు.. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించినట్టు ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

## రీల్స్‌లో అలా, రియల్‌గా ఇలా..



సోషల్ మీడియా రీల్స్‌లో పద్ధతిగా కనిపిస్తూ.. వెనుక హనీట్రాప్ దందాలకు పాల్పడుతున్న కరీంనగర్ కిలాడీ దంపతుల బాగోతం బట్టబయలైంది. ఇన్ స్టాగ్రామ్‌లో సంప్రదాయ దుస్తుల్లో కనిపిస్తూ, గొప్ప డైలాగులతో అమాయక వ్యాపారవేత్తలను ఆకర్షించడం వీరి శైలి. తమ వలలో పడిన వారిని ఇంటికి పిలిచి, బెడ్‌రూమ్‌లో రహస్య కెమెరాలతో న్యూడ్ వీడియోలు చిత్రీకరించేవారు. ఆపై ఆ వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేశారు. పరువుకు భయపడి చాలామంది మౌనంగా ఉన్నా.. ఒక బాధితుడి ఫిర్యాదుతో ఈ దంపతుల నిజస్వరూపం బయటపడింది. బయటకి పద్ధతిగా కనిపించే వీరి వెనుక ఉన్న నేరపూరిత కోణం అందరినీ విస్తుగొలిపింది. సోషల్ మీడియా అనేది నేడు ఒక మాయా ప్రపంచం. అక్కడ కనిపించేవన్నీ నిజం కావు అని చెప్పడానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వెలుగుచూసిన హనీట్రాప్ కేసులే నిదర్శనం. ఇన్ స్టాగ్రామ్ రీల్స్ లో సంప్రదాయంగా కనిపిస్తూ.. పద్ధతిగా మాట్లాడే కొందరు మహిళలు.. తెర వెనుక ఎంతటి ఘోరాలకు పాల్పడుతున్నారో ఈ ఉదంతం కళ్లకు కడుతోంది. ముఖ్యంగా ఒక జంట 'ఈజీ మనీ' కోసం పక్కా మాస్టర్ ప్లాన్ తో అమాయకులను ముగ్గులోకి దింపి.. వారి జీవితాలను ఛిద్రం చేసిన తీరు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో వాళ్లకు సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. వారు మాట్లాడే మాటలకు.. చేసిన పనులకు ఎలాంటి సంబంధం లేదంటూ.. నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

**రీల్స్ లో వలపు వల.. రియల్ గా బ్లాక్ మెయిల్..**

చూసేందుకు ఎంతో అందంగా ఉంటూ, ఖరీదైన దుస్తులతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ అప్‌లోడ్ చేస్తూ ఈ కిలాడీ మహిళ పాపులర్ అయ్యింది. ఆమె వీడియోలకు లైక్ కొట్టి, కామెంట్ చేసే వారి ప్రొఫైల్స్‌ను నిశితంగా పరిశీలిస్తారు. ఎవరైతే ధనవంతులు, ప్రముఖ వ్యాపారులుగా కనిపిస్తారో వారిని లక్ష్యంగా చేసుకుంటారు. మొదట స్నేహపూర్వకంగా మెసేజ్ లు పంపి.. ఆ తర్వాత తీయని మాటలతో నమ్మిస్తారు. మెల్లగా వారిని తమ నివాసానికి ఆహ్వానిస్తారు. అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. ఆ దంపతులు నివసించే అపార్ట్‌మెంట్ లోని బెడ్ రూమ్ లో భర్తే స్వయంగా రహస్య కెమెరాలను అమర్చాడు. తన భార్య బాధితులతో ఏకాంతంగా ఉన్న సమయాలను ఆ కెమెరాల్లో చిత్రీకరిస్తారు. ఒక్కసారి వీడియో రికార్డ్ అయ్యాక.. అప్పటివరకు ఉన్న స్నేహం ముసుగు తీసి అసలు స్వరూపాన్ని చూపిస్తారు. ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని లేదా రేప్ కేసు పెడతామని బెదిరించి లక్షలాది రూపాయలు వసూలు చేస్తారు.

**వ్యాపార నష్టాల సాకుతో నేరాల బాట..**

పోలీసుల విచారణలో నిందితులు వెల్లడించిన వివరాలు విస్తుగొలుపుతున్నాయి. మంచిర్యాల జిల్లాకు చెందిన ఈ దంపతులు గతంలో మార్బుల్ మరియు ఇంటీరియర్ డెకరేషన్ వ్యాపారం చేసేవారు. అందులో భారీగా నష్టాలు రావడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఆ అప్పుల నుంచి త్వరగా బయటపడేందుకు షార్ట్ కట్ మార్గాల కోసం యూట్యూబ్‌లో వెతికారు. హనీట్రాప్ ద్వారా సులభంగా డబ్బు సంపాదించవచ్చని గ్రహించి.. భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఈ నేరానికి పూనుకున్నారు. నిందితురాలు డింపుల్ పేరుతో సోషల్ మీడియా ఖాతాలు తెరిచి బాధితులకు గాలం వేసేది.

## ఆ జిల్లా కలెక్టర్ షాకింగ్ నిర్ణయం..



మున్సిపల్ ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఆర్మూర్ జెడ్పీ మహిళా హైస్కూల్ హెడ్మాస్టర్ వనజా రెడ్డి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆర్మూర్‌లోని 4, 5, 6 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు పొందిన ఆమె.. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యారు. దీనిని తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, కఠిన చర్యలకు ఆదేశించడంతో జిల్లా విద్యాశాఖాధికారి ఆమెను సస్పెండ్ చేశారు. మరోవైపు.. బాన్సువాడలో నామినేషన్ల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ నెల 30 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని.. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా లేదా విధుల్లో అలసత్వం వహించినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిన ఆర్మూర్ జెడ్పీ మహిళా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వనజా రెడ్డిపై వేటు పడింది. ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైనందుకు గాను ఆమెను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వనజా రెడ్డికి ఆర్మూర్‌లోని 4, 5, 6 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల వంటి అత్యంత కీలకమైన సమయంలో అధికారుల అనుమతి తీసుకోకుండా ఆమె విధులకు రాలేదు. ఈ విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ.. వనజా రెడ్డిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆమెపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. మరోవైపు.. బాన్సువాడలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఇన్‌ఛార్జ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లు సమర్పించవచ్చు. పోటీ చేసే అభ్యర్థి సదరు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా ఓటరుగా ఉంటే సరిపోతుంది. అభ్యర్థిని ప్రతిపాదించే వారు మాత్రం కచ్చితంగా అదే వార్డు లేదా డివిజన్‌కు చెందిన ఓటరై ఉండాలి. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కమిషనర్లను ఆదేశించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్లు ఈ పర్యవేక్షణలో పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వనజా రెడ్డిపై తీసుకున్న తరహాలోనే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

## హైదరాబాద్ వేదికగా భారత్-అమెరికా 'ట్రస్ట్' సదస్సు..




హైదరాబాద్ వేదికగా జరిగిన 'యూఎస్-ఇండియా ట్రస్ట్' సదస్సు భారత్-అమెరికా దేశాల మధ్య సాంకేతిక సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. కృత్రిమ మేధ (AI), సైబర్ సెక్యూరిటీ రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది. 2025లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ప్రారంభించిన ఈ ఇనిషియేటివ్ ద్వారా సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్ వంటి కీలక రంగాల్లో విద్యాసంస్థలు, పరిశ్రమలు కలిసి పనిచేయనున్నాయి. అమెరికా జాతీయ భద్రతను కాపాడుతూనే.. భారత ఆర్థిక అవకాశాలను విస్తరించడం ఈ భాగస్వామ్య ప్రధాన ఉద్దేశం. టెక్నాలజీ రంగంలో ప్రపంచ అగ్రదేశాలైన భారత్, అమెరికాల మధ్య సంబంధాలు సరికొత్త శిఖరాలకు చేరుకున్నాయి. హైదరాబాద్ వేదికగా జరిగిన ఒక చారిత్రాత్మక సదస్సులో రెండు దేశాల మధ్య 'యూఎస్-ఇండియా ట్రస్ట్' ఇనిషియేటివ్‌ను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించాయి. కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యంత కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో జరిగిన ఈ సదస్సులో ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రముఖ విద్యావేత్తలు, పారిశ్రామిక దిగ్గజాలు పాల్గొని తమ ఆలోచనలను పంచుకున్నారు.

**ప్రకటనల నుంచి ఆచరణ వైపు..**

ఈ సదస్సు ద్వారా రెండు దేశాల అగ్రనేతల మధ్య జరిగిన ఒప్పందాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా అడుగులు పడ్డాయి. ఏఐ మౌలిక సదుపాయాల అభివృద్ధి, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా రెండు దేశాల సాంకేతిక సామర్థ్యాలను మెరుగుపరచడమే ఈ 'ట్రస్ట్' లక్ష్యం. ఈ ఒప్పందాలన్నీ అమెరికా, భారత్ ప్రయోజనాలకు అనుగుణంగా, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సాగనున్నాయి. సదస్సులో పాల్గొన్న అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మాట్లాడుతూ.. 'ట్రస్ట్ అనేది అమెరికా జాతీయ భద్రతను, ఆర్థిక ప్రయోజనాలను ఎలా కాపాడుకుంటుందో చెప్పడానికి ఒక గొప్ప ఉదాహరణ. భారత్‌తో కలిసి పని చేయడం ద్వారా మేము సురక్షితమైన సాంకేతిక వ్యవస్థలను నిర్మిస్తున్నాం. ఇది అమెరికా ఆవిష్కరణలను రక్షించడమే కాకుండా, కొత్త అవకాశాలను సృష్టిస్తుంది. సెప్టెంబర్ 2025లో అమెరికా విదేశాంగ మంత్రి (Secretary) రూబియో చెప్పినట్లుగా.. భారత్-అమెరికా మధ్య ఉన్న 'కాంపాక్ట్' (COMPACT) ఒప్పందం వాణిజ్యం, రక్షణ , ఎనర్జీ రంగాల్లో మన సహకారాన్ని మరో స్థాయికి తీసుకెళ్తుంది" అని వివరించారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఛైర్మన్ వై. వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. 'విద్యా, పారిశ్రామిక రంగాల మధ్య సంబంధాలను పెంచడంలో ఇది ఒక చారిత్రాత్మక సందర్భం. ఏఐ , సైబర్ సెక్యూరిటీ వంటి వేగంగా మారుతున్న రంగాల్లో ఒకరికొకరు తోడ్పడుతూ జ్ఞానాన్ని పంచుకోవడం వల్ల రెండు దేశాలకు ఎంతో ప్రయోజనం ఉంటుంది' అని తెలిపారు. పర్డ్యూ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ జేమ్స్ లెరమ్స్ తన కీలక ప్రసంగంలో పరిశోధనలు, నైపుణ్య అభివృద్ధిలో విశ్వవిద్యాలయాల పాత్ర ఎంత ముఖ్యమో చెప్పారు. ఈ సదస్సులో భాగంగా నాలుగు ప్రధానాంశాలపై చర్చలు జరిగాయి. వాటిలో.. విధానాల అమలు. రెండు దేశాల ప్రభుత్వాల నిబంధనలు ఏఐ ఎదుగుదలకు ఎలా సహకరిస్తాయి? డేటా రక్షణ, సరిహద్దుల మధ్య పరిశోధనల్లో ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలి? అనే అంశాలపై చర్చించారు. ఆవిష్కరణల అనుసంధానం..

## హైడ్రా కమిషనర్ సీరియస్..



హైదరాబాద్‌లో నిబంధనలు ఉల్లంఘించిన వాణిజ్య సముదాయాలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లోని నీరూస్ షోరూంలో అనుమతి లేని రూఫ్ షెడ్లు, సెల్లార్లలో నిబంధనలకు విరుద్ధంగా వస్త్రాల నిల్వను గుర్తించిన కమిషనర్ ఏవీ రంగనాథ్ దానిని సీజ్ చేయాలని ఆదేశించారు. అలాగే.. నాంపల్లిలో ఫైర్ సేఫ్టీ పాటించని ఫర్నీచర్ షోరూంను కూడా అధికారులు మూసివేయించారు. ఈ భవనాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, 'ఫైర్ అన్‌సేఫ్' బోర్డులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగరంలో అక్రమ కట్టడాలతో పాటు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన వాణిజ్య సముదాయాలపై హైడ్రా తన పంజా విసిరింది. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న భవనాలపై అధికారులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా అగ్నిమాపక భద్రత పాటించని సంస్థలపై కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. నగరంలోని సంపన్నుల ప్రాంతమైన జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 36లో ఉన్న ప్రముఖ వస్త్ర విక్రయ సంస్థ 'నీరూస్' (Neeru's) షోరూంను అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అనుమతి పొందిన అంతస్తుల కంటే అదనంగా రూఫ్ షెడ్డు వేసి, దానిని గోదాముగా మార్చడాన్ని అధికారులు గుర్తించారు. భవనంలో మూడు సెల్లార్లు, నాలుగు అంతస్తులు ఉన్నాయి. అయితే.. పై అంతస్తులో భారీగా వస్త్రాలను నిల్వ ఉంచడం వల్ల ప్రమాద సమయంలో మంటలు ఆర్పడం అసాధ్యంగా మారుతుంది. కనీస ఫైర్ ఎన్వోసీ (NOC) లేకపోవడమే కాకుండా.. అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరాలు (Fire extinguishers) పనికిరాకుండా పోయాయని అధికారులు నిర్ధారించారు. దీంతో ఈ షోరూంను 'అన్ సేఫ్'గా ప్రకటిస్తూ విద్యుత్ సరఫరా నిలిపివేసి, హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేశారు. గతంలో నాంపల్లి స్టేషన్ రోడ్డులోని బచ్చాస్ ఫర్నీచర్ దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం ఐదుగురి ప్రాణాలను బలితీసుకుంది. ఈ ఘటన జరిగిన తర్వాత కూడా వ్యాపారస్తుల్లో మార్పు రాకపోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. అదే ప్రాంతంలో ఉన్న రహీమ్, మన్నన్ ఎస్టేట్స్ స్టాండర్డ్ ఫర్నీచర్ దుకాణంలో అధికారులు సోదాలు చేశారు. ఆరు అంతస్తుల ఈ భవనంలో మెట్ల మార్గాన్ని కూడా వదలకుండా ఫర్నీచర్ నింపేయడం చూసి అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగితే బయటకు వచ్చే మార్గం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ నిబంధనలు తుంగలో తొక్కడంతో వెంటనే ఈ భవనాన్ని సీజ్ చేశారు. నగరంలో ఎక్కడైనా వాణిజ్య సముదాయాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నా.. సెల్లార్లను గోదాములుగా మార్చి ప్రమాదకర వస్తువులను నిల్వ ఉంచినా ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 9000113667, కమిషనర్ వాట్సాప్ నంబరు 7207923085 ద్వారా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఫొటోలు, వీడియోలను 'Commissioner_HYDRAA' ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా కూడా పంపవచ్చని పేర్కొన్నారు. వ్యాపార సంస్థలు లాభాల కంటే పౌరుల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని.. లేనిపక్షంలో లైసెన్సుల రద్దుతో పాటు కఠిన శిక్షలు తప్పవని హైడ్రా హెచ్చరించింది.

## తెలంగాణ రైతులకు శుభవార్త..



తెలంగాణలోని గిరిజన రైతుల భూములకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని వేగంగా అమలు చేస్తోంది. ఈ స్కీమ్ కోసం నాబార్డ్ నుండి రూ. 600 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అటవీ హక్కుల పత్రాలు (ROFR) కలిగిన 2.1 లక్షల మంది రైతుల ఆధీనంలోని 6 లక్షల ఎకరాలకు దీని ద్వారా ప్రయోజనం చేకూరనుంది. ప్రతి రైతుకు రూ. 6 లక్షల విలువైన సోలార్ పంపు సెట్లు, ప్యానెళ్లను 100 శాతం సబ్సిడీతో ఉచితంగా అందజేస్తారు. ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా రైతులకు నెలకు రూ. 5,000 వరకు అదనపు ఆదాయం లభిస్తుంది. మార్చిలో నిధులు అందగానే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. తెలంగాణలోని గిరిజన రైతుల సాగు భూములకు నీటి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం అమలుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ పథకం కోసం జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) నుంచి రుణాన్ని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఇప్పటికే నాబార్డ్ ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు.

**తొలి దశలో 10 వేల మందికి లబ్ధి..**

ప్రభుత్వ గ్యారెంటీతో మొదటి విడతలో రూ. 600 కోట్ల రుణం ఇచ్చేందుకు నాబార్డ్ సుముఖత వ్యక్తం చేసింది. వచ్చే మార్చి నెల నాటికి ఈ నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 వేల మంది గిరిజన రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఇప్పటికే ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా ప్రభుత్వం మరో రూ. 600 కోట్లు కేటాయించిన నేపథ్యంలో.. పథకం అమలు మరింత వేగవంతం కానుంది. నిధులు అందిన వెంటనే అన్ని జిల్లాల్లో అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ పథకం కింద అటవీ హక్కుల పత్రాలు (ROFR) కలిగిన సుమారు 2.1 లక్షల మంది గిరిజన రైతుల ఆధీనంలోని 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కో రైతుకు దాదాపు రూ. 6 లక్షల విలువైన సోలార్ పంపు సెట్లు, ప్యానెళ్లను 100 శాతం సబ్సిడీతో ఉచితంగా అందజేస్తారు. వ్యవసాయ అవసరాల కోసం వాడుకోగా మిగిలిన విద్యుత్‌ను విద్యుత్ గ్రిడ్‌కు విక్రయించే అవకాశం కల్పిస్తున్నారు. తద్వారా రైతులకు నెలకు రూ. 3,000 నుండి రూ. 5,000 వరకు అదనపు ఆదాయం లభించనుంది.




# ఆర్‌సీబీ రికార్డు విజయం




గత రాత్రి (జనవరి 29, 2026) వడోదరలోని బీసీఏ స్టేడియంలో జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్ 18వ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అద్భుత ప్రదర్శనతో యూపీ వారియర్స్‌ను 8 వికెట్ల తేడాతో మట్టికరిపించి నేరుగా ఫైనల్‌కు చేరుకుంది. టాస్ గెలిచిన ఆర్‌సీబీ కెప్టెన్ స్మృతి మంధాన తొలుత బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన యూపీ వారియర్స్‌కు ఓపెనర్లు దీప్తి శర్మ (55), మెగ్ లాన్నింగ్ (41) తొలి వికెట్‌కు 74 పరుగుల బలమైన భాగస్వామ్యాన్ని అందించి శుభారంభం చేశారు. అయితే, ఆర్‌సీబీ బౌలర్ నాడిన్ డి క్లెర్క్ (4/22) తన స్పెల్‌తో యూపీ బ్యాటింగ్ లైనప్‌ను కోలుకోలేని దెబ్బ తీయడంతో, ఒక దశలో భారీ స్కోరు సాధించేలా కనిపించిన యూపీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి కేవలం 143 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ క్రమంలో నాడిన్ డి క్లెర్క్ అత్యధిక వికెట్లతో 'పర్పుల్ క్యాప్'ను దక్కించుకోగా, గ్రేస్ హారిస్ కూడా బంతితో మెరిసి 2 కీలక వికెట్లు పడగొట్టింది. అనంతరం 144 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి ఓపెనర్లు గ్రేస్ హారిస్, స్మృతి మంధాన ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. గ్రేస్ హారిస్ కేవలం 37 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 75 పరుగులు చేసి విధ్వంసం సృష్టించగా, ఆమెకు తోడుగా స్మృతి మంధాన (54లి) క్లాస్ ఇన్నింగ్స్‌తో అజేయ అర్ధశతకాన్ని నమోదు చేసింది. వీరిద్దరూ కలిసి కేవలం 55 బంతుల్లోనే 108 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి మ్యాచ్‌ను ఏకపక్షం చేశారు. ఫలితంగా ఆర్‌సీబీ కేవలం 13.1 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న గ్రేస్ హారిస్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకుంది. ఈ ఘనవిజయంతో ఆర్‌సీబీ 12 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా నిలిచి ఫైనల్ బెర్తును ఖరారు చేసుకోగా, యూపీ వారియర్స్ ప్లేఆఫ్స్ రేసు నుండి దాదాపు నిష్క్రమించింది. ఆర్‌సీబీ అభిమానులు తమ జట్టు వరుసగా రెండో ఏడాది కూడా ఫైనల్‌కు చేరడంతో సంబరాల్లో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ మరియు ఫీల్డింగ్ ఇలా అన్ని విభాగాల్లోనూ ఆర్‌సీబీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించి తమ టైటిల్ ఫేవరెట్ హోదాను చాటుకుంది. గత రాత్రి జరిగిన ఈ అద్భుత పోరు కేవలం ఒక విజయానికి మాత్రమే పరిమితం కాకుండా, మహిళా క్రికెట్‌లో ఆర్‌సీబీ ఆధిపత్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. మైదానంలోని వాతావరణం ఆది నుంచీ ఆర్‌సీబీకి అనుకూలంగా ఉండటంతో, అభిమానుల కేరింతల మధ్య క్రీడాకారిణులు రెట్టింపు ఉత్సాహంతో ఆడారు. యూపీ వారియర్స్ ఇన్నింగ్స్ మధ్యలో తడబడటం ఆ జట్టు వ్యూహాల లోపాన్ని ఎత్తిచూపగా, దానిని సమర్థవంతంగా వినియోగించుకున్న బెంగళూరు ఫీల్డర్లు పరుగులను నియంత్రించడంలో అద్భుతమైన చురుకుదనాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా బౌండరీ లైన్ వద్ద సోఫీ డివైన్ చేసిన డైవింగ్ క్యాచ్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచిందని చెప్పవచ్చు. లక్ష్య ఛేదనలో గ్రేస్ హారిస్ బ్యాటింగ్ తీరు చూస్తుంటే, ఆమె బంతిని ఎటువైపు కావాలంటే అటువైపు మళ్లించే నైపుణ్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. పవర్ ప్లే ముగిసే సమయానికే జట్టు స్కోరు 70 దాటడంతో మ్యాచ్ ఫలితంపై అప్పుడే స్పష్టత వచ్చేసింది. యూపీ బౌలర్లలో సోఫీ ఎకిల్‌స్టోన్ వంటి దిగ్గజాలు ఉన్నప్పటికీ, స్మృతి మంధాన తన సహజసిద్ధమైన కవర్ డ్రైవ్స్ మరియు పుల్ షాట్లతో వారి లయను దెబ్బతీసింది. స్టేడియంలోని ప్రతి మూలకు బంతిని పంపిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించిన తీరు అమోఘం. ఈ విజయం తర్వాత పాయింట్ల పట్టికలో నెట్ రన్ రేట్ భారీగా పెరగడం ఆర్‌సీబీకి ఫైనల్‌లో మానసిక ధైర్యాన్ని ఇస్తుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్ల సంబరాలు మరియు కోచ్ లూక్ విలియమ్స్ వ్యూహాల పట్ల వ్యక్తం చేసిన సంతృప్తి జట్టు ఐక్యతను చాటింది. ఈ ప్రదర్శన చూస్తుంటే ఈ ఏడాది కప్పు కొట్టడం ఆర్‌సీబీకి పెద్ద కష్టమేమీ కాదనిపిస్తోంది. యువ క్రీడాకారిణులు శ్రేయాంక పాటిల్ మరియు ఆశా శోభన కూడా తమ వంతు సహాయం అందిస్తూ సీనియర్లకు అండగా నిలవడం విశేషం. మిగిలిన జట్లు ఇప్పుడు ఆర్‌సీబీని ఎదుర్కోవడానికి ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతేడాది ఛాంపియన్లుగా నిలిచిన స్ఫూర్తితో, ఈసారి కూడా అదే ఊపును కొనసాగిస్తూ వరుస విజయాలతో దూసుకుపోవడం లీగ్‌లోనే హాట్ టాపిక్‌గా మారింది. ఈ విజయం తదుపరి మ్యాచ్‌లలో పాల్గొనే జట్లపై ఒత్తిడిని పెంచడమే కాకుండా, స్టేడియానికి వచ్చే ప్రేక్షకుల సంఖ్యను కూడా భారీగా పెంచేలా ఉంది. మున్ముందు జరగబోయే నాకౌట్ పోరులో ఆర్‌సీబీ తన ప్రైమ్ ఫామ్‌ను ఇలాగే కొనసాగిస్తే, మరే ఇతర జట్టుకైనా వారిని అడ్డుకోవడం దాదాపు అసాధ్యం.



# టీ20 వరల్డ్‌కప్‌కు సుందర్ ఫిట్ అయితేనే ఆ ప్లాన్..

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్ ఇంకా తేలలేదు. టీ20 వరల్డ్ కప్ 2026కు అతని అందుబాటుపై సందేహాలు నెలకొన్నాయి. ఫిబ్రవరి 4న ఫిట్‌నెస్ టెస్ట్ జరగనుంది. గాయం నుంచి కోలుకోవడానికి ఊహించిన దానికంటే ఎక్కువ సమయం పడుతుండటంతో, సెలెక్టర్లు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించారు. అతని ఫిట్‌నెస్ రిపోర్ట్ వరల్డ్ కప్ ప్లాన్స్‌పై కీలకం కానుంది. వాషింగ్టన్ సుందర్ అందుబాటులో లేకపోతే ఆ స్థానంలో రియాన్ పరాగ్‌ని తీసుకునే అవకాశం ఉంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. టీ20 వరల్డ్ కప్ 2026కు ముందు అతని అందుబాటు సందేహంలోనే ఉండగా, ఫిబ్రవరి 4న బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ టెస్ట్ నిర్వహించనున్నారు. జనవరి 11న న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో వాషింగ్టన్ సుందర్ సైడ్ స్ట్రెయిన్‌కు గురయ్యాడు. అప్పట్లో గాయం తేలికపాటిదే అనుకున్నప్పటికీ, కోలుకోవడానికి ఊహించిన దానికంటే ఎక్కువ సమయం పడుతోంది. దీంతో వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌కు ముందే అతను ఫిట్ అవుతాడా లేదా అన్న దానిపై సెలెక్టర్లు వేచి చూస్తున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం.. వాషింగ్టన్ ఫిట్‌నెస్‌పై అధికారిక మెడికల్ రిపోర్ట్ వచ్చే వరకు బ్యాకప్ ప్లాన్స్‌ను అమలు చేయకూడదని సెలక్షన్ కమిటీ నిర్ణయించింది. జనవరి 30 వరకు జట్టులో మార్పులు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, టోర్నమెంట్ టెక్నికల్ కమిటీ ఆమోదిస్తే పోటీ మధ్యలో కూడా గాయపడిన ఆటగాడి స్థానంలో రీప్లేస్‌మెంట్‌ను తీసుకునే అవకాశం ఉంటుంది. భారత జట్టు ఫిబ్రవరి 3న ముంబైలో తొలి ట్రైనింగ్ సెషన్‌కు చేరుకోనుంది. ఫిబ్రవరి 4న దక్షిణాఫ్రికాతో జరిగే వార్మప్ మ్యాచ్‌కు ముందు వాషింగ్టన్ ఫిట్‌నెస్ టెస్ట్ ఫలితం కీలకంగా మారనుంది. సుందర్ గాయం గురించి బీసీసీఐ అధికారికంగా వివరాలు వెల్లడించకపోయినా, వాషింగ్టన్‌కు వెన్నెముక దగ్గర, పక్క భాగంలో మసిల్ టియర్ ఉన్నట్లు వర్గాలు చెబుతున్నాయి. ఈ గాయం సహజంగా మానాల్సి ఉండటంతో అతన్ని ఇంకా రిటర్న్ టు ప్లే ప్రక్రియలోకి తీసుకురాలేదని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. బుధవారం జరిగిన ప్రాక్టీస్‌లో వాషింగ్టన్ గట్టి డ్రిల్స్ చేయలేదని సమాచారం. అయితే తిలక్ వర్మ, రియాన్ పరాగ్ మాత్రం సిమ్యులేషన్ మ్యాచ్‌లో పాల్గొన్నారు. వాషింగ్టన్ స్థానంలో తిలక్ వర్మను అవసరమైతే జట్టులోకి తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే అక్షర్ పటేల్ ఈ సిరీస్‌లో ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడినా, జట్టు కాంబినేషన్ బాగానే ఉందని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. స్పిన్ ఆల్‌రౌండర్ లేకపోయినా సమతూకం బాగానే ఉన్నట్లు విశ్లేషిస్తున్నారు. రియాన్ పరాగ్‌ను వాషింగ్టన్‌కు ప్రత్యామ్నాయంగా పరిగణిస్తున్నారు. అయితే వాషింగ్టన్ సుందర్ టోర్నమెంట్ ఆఖరి దశలకు అయినా ఫిట్ అవుతాడన్న నమ్మకం ఉంటే, అతని కోసం జట్టు వేచి చూసే అవకాశముందని బోర్డు వర్గాలు సూచిస్తున్నాయి. అతని ఫిట్‌నెస్ టెస్ట్ ఫలితం వరల్డ్ కప్ ప్లాన్స్‌పై కీలక ప్రభావం చూపనుంది.




# రూ.9,000 కోట్ల బిడ్లతో రికార్డ్ డీల్!



ఐపీఎల్‌లో ఇకపై ట్రోఫీలే కాదు, ఫ్రాంచైజీల విలువ కూడా ముఖ్యమవుతోంది. రాజస్థాన్ రాయల్స్ ఇప్పుడు బిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరేందుకు సిద్ధమవుతోంది. అంతర్జాతీయ పెట్టుబడిదారుల ఆసక్తితో ఈ జట్టు విలువ రూ. 9,000 కోట్లు దాటనుంది. ఈ పరిణామాలతో ఆర్సీబీ యజమానులు కూడా యాజమాన్య మార్పుపై ఆలోచిస్తున్నారట. ఐపీఎల్ చరిత్రలో ఇది ఓ కీలక ఘట్టం కానుంది. ఆర్సీబీకి జట్టు విలువ 2 బిలియన్ డాలర్ల వరకు వెళ్లే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఐపీఎల్‌లో ఇప్పటివరకు ట్రోఫీలే జట్ల గుర్తింపుగా ఉండేవి. ఇప్పుడు పరిస్థితి మారుతోంది. ఫ్రాంచైజీల విలువే ప్రధాన అంశంగా మారింది. ఈ క్రమంలో రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ చరిత్రలోనే తొలి బిలియన్ డాలర్ ఫ్రాంచైజీగా మారే దశకు చేరుకుంది. జైపూర్ కేంద్రంగా ఉన్న రాజస్థాన్ రాయల్స్‌కు ప్రస్తుతం భారీ బిడ్లు వస్తున్నాయి. సమాచారం ప్రకారం, ఈ జట్టు విలువ 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మధ్య ఉండే అవకాశముంది. భారత కరెన్సీలో ఇది సుమారు రూ. 9,000 కోట్లకు పైగా. ఇప్పటివరకు ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన ఫ్రాంచైజీగా లక్నో సూపర్ జెయింట్స్ ఉంది. ఆ జట్టును ఆర్పీఎస్‌జీ గ్రూప్ రూ. 7,090 కోట్లకు కొనుగోలు చేసింది. ఇటీవలి సీజన్లలో రాజస్థాన్ రాయల్స్ మైదానంలో పెద్దగా రాణించకపోయినా, వ్యాపార పరంగా మాత్రం ఆ జట్టు విలువ పెరుగుతూనే ఉంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఐపీఎల్‌పై చూపిస్తున్న ఆసక్తే దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం ఎమర్జింగ్ మీడియా వెంచర్స్ వద్ద ఉంది. రెడ్‌బర్డ్ క్యాపిటల్ పార్ట్‌నర్స్, టైగర్ గ్లోబల్ కూడా భాగస్వాములుగా ఉన్నాయి. అమెరికన్ ఇన్వెస్టర్ కాల్ సోమాని సహా టైమ్స్ ఇంటర్నెట్, బ్లాక్‌స్టోన్, కార్లైల్ గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు ఈ డీల్‌పై ఆసక్తి చూపుతున్నాయి. ఈ విక్రయ ప్రక్రియను అంతర్జాతీయ సంస్థ రైన్ గ్రూప్ నిర్వహిస్తోంది. ఇదే సంస్థ గతంలో చెల్సీ, మాంచెస్టర్ యునైటెడ్ వంటి క్లబ్బుల విక్రయాలను కూడా పర్యవేక్షించింది. ఇప్పుడు ఈ పరిణామాల ప్రభావం మరో జట్టుపై పడుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా యాజమాన్య మార్పుపై ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఆర్సీబీకి భారీ ఫ్యాన్ బేస్ ఉండటంతో, ఆ జట్టు విలువ 2 బిలియన్ డాలర్ల వరకు వెళ్లే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్‌కు వచ్చిన బిడ్లతో ఆర్సీబీ యజమానులు మార్కెట్‌ను పరీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. బ్లాక్‌స్టోన్, కార్లైల్ వంటి సంస్థలు రెండు జట్లపైనా ఆసక్తి చూపుతున్నాయన్న వార్తలు వినిపిస్తున్నాయి. మైదానంలో ఫలితాలు మారవచ్చు. కానీ ఐపీఎల్ ఫ్రాంచైజీల విలువ మాత్రం వేగంగా పెరుగుతోంది. రాజస్థాన్ రాయల్స్ డీల్ పూర్తయితే, ఐపీఎల్ వ్యాపార చరిత్రలో అది ఓ కీలక ఘట్టంగా నిలవనుంది.

# ఐసీసీకి ఆఫర్, పాకిస్తాన్ తప్పుకుంటే మేం రెడీ..



ఐసీసీ టీ - 20 వరల్డ్ కప్ 2026లో పాకిస్తాన్ పాల్గొనడంపై సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో ఐస్‌లాండ్ క్రికెట్ సరదాగా స్పందిస్తూ, పాకిస్తాన్ తప్పుకుంటే తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. ఈ సెటైరికల్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బంగ్లాదేశ్ నిర్ణయం నేపథ్యంలో పాకిస్తాన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. తుది నిర్ణయం కోసం క్రికెట్ ప్రపంచం ఎదురుచూస్తోంది. ఫిబ్రవరి 7 నుంచి టీ 20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. టీ20 వరల్డ్ కప్ 2026 విషయంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నిర్ణయం ఇంకా స్పష్టంగా రాకపోవడంతో, ఈ అంశంపై ఐస్లాండ్ క్రికెట్ సరదాగా చేసిన కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పాకిస్తాన్ టోర్నీ నుంచి తప్పుకుంటే తమ జట్టు రెడీగా ఉందంటూ ఐస్లాండ్ క్రికెట్ చేసిన పోస్ట్ క్రికెట్ అభిమానులను నవ్విస్తోంది. ఫిబ్రవరి 7 నుంచి టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుండగా, పాకిస్తాన్ పాల్గొనడంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నక్వీ ఇప్పటికే ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశం తర్వాత శుక్రవారం లేదా వచ్చే సోమవారం తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఇదే సమయంలో ఐస్లాండ్ క్రికెట్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో సరదా పోస్ట్ చేసింది. "పాకిస్తాన్ త్వరగా నిర్ణయం తీసుకోవాలి. వాళ్లు ఫిబ్రవరి 2న టోర్నీ నుంచి తప్పుకుంటే, మేము వెంటనే బయల్దేరేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ కొలంబోకి సమయానికి చేరుకోవడం పెద్ద లాజిస్టిక్స్ సమస్యగా ఉంది. మా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌కు నిద్రే రాదు" అంటూ హాస్యంగా రాసింది. దీంతో పాటు ఐస్లాండ్ నుంచి కొలంబో వరకు ప్రయాణ వివరాల స్క్రీన్‌షాట్‌ను కూడా షేర్ చేసి, చివరి నిమిషంలో జట్టును పిలిస్తే వచ్చే సమస్యలను వ్యంగ్యంగా చూపించింది. ఈ పోస్ట్‌కు అభిమానుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఈ వ్యవహారానికి నేపథ్యం బంగ్లాదేశ్ తీసుకున్న నిర్ణయం. భద్రతా కారణాలను చూపుతూ భారత్‌లో టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఆడలేమని బంగ్లాదేశ్ స్పష్టం చేయడంతో, ఐసీసీ వారిని టోర్నీ నుంచి తొలగించి స్కాట్లాండ్‌ను జట్టులోకి తీసుకుంది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, బహిష్కరణ అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ప్రకటించింది. అయితే, టోర్నీకి ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉండటంతో పాకిస్తాన్ తుది నిర్ణయం కోసం క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇదిలా ఉండగా, పాకిస్తాన్ తమ టీ20 వరల్డ్ కప్ జట్టును ఇప్పటికే ప్రకటించింది. ఆ జట్టు, ఆస్ట్రేలియాతో ఆడబోయే సిరీస్ జట్టుతో దాదాపు ఒకేలా ఉండటం గమనార్హం. పాకిస్తాన్ నిర్ణయం ఏదైనా కావొచ్చు, కానీ ఐస్లాండ్ క్రికెట్ చేసిన ఈ సరదా ఆఫర్ మాత్రం వరల్డ్ కప్ ముందర అభిమానులకు మంచి వినోదాన్ని అందించింది.





# కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న మృణాల్...
# బాలీవుడ్‌లోకి ప్రీతి ముకుందన్...



ప్రస్తుతం సినీ పరిశ్రమలో హీరోయిన్లు భాషా భేదం లేకుండా అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. ఉత్తరాది కథానాయికలు దక్షిణాదిలో అడుగుపెడుతుంటే, సౌత్ హీరోయిన్లు బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తున్నారు. 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ తాజాగా ఓ తమిళ్ ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని టాక్ వినిపిస్తోంది. మరోవైపు ప్రీతి ముకుందన్ హిందీ చిత్ర పరిశ్రమలో క్రేజీ ఆఫర్ అందుకుందని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం చర్చల దశలో ఉన్న ఈ క్రేజీ ప్రాజెక్టులపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. వారానికో కొత్త హీరోయిన్ పరిచయమయ్యే సినీ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడం ఏమంత ఈజీ కాదు. అందుకే క్రేజ్ ఉన్నప్పుడే క్యాష్ చేసుకోవాలని కథానాయికలు భావిస్తుంటారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే చూస్తుంటారు. పాన్ ఇండియా ట్రెండ్ మొదలైన తర్వాత ఇతర భాషల్లోనూ సత్తా చాటాలని ఆశ పడుతున్నారు. నార్త్ హీరోయిన్లు సినిమాల్లో నటించడానికి ఇంట్రెస్ట్ చూపిస్తుంటే.. దక్షిణాది భామలు బాలీవుడ్ వైపు చూస్తున్నారు. ఇప్పటికే అనేకమంది సౌత్ హీరోయిన్లు హిందీ చిత్ర పరిశ్రమలో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. వారిలో కొందరు క్లిక్ అయితే, మరికొందరు ఫేడ్ అవుట్ అయిపోయారు. ఈ క్రమంలో ఇప్పుడు దక్షిణాది కథానాయిక ప్రీతి ముకుందన్ బాలీవుడ్ లో ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఓం భీమ్ బుష్ సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా తెరంగేట్రం చేసిన ప్రీతి.. స్టార్ మూవీతో తమిళ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. 'కన్నప్ప' సినిమాలో నెమలి పాత్రలో కనువిందు చేసింది. అలానే సర్వం మాయ అనే మలయాళ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టింది. ఇప్పుడు ప్రీతి ముకుందన్ హిందీలో బంపర్ ఆఫర్ పట్టేసిందని, బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ కి జోడీ కట్టనుందని టాక్ వినిపిస్తోంది. కార్తిక్ ఆర్యన్ ప్రస్తుతం 'నాగ్జిల్లా' సినిమాతో పాటుగా కబీర్ ఖాన్ దర్శకత్వంలో ఓ మూవీ చేస్తున్నాడు. ఈ రెండింటిలో ఒక సినిమాలో కార్తిక్ సరసన ప్రీతి హీరోయిన్ గా కనిపించనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమెతో చర్చలు జరుగుతున్నాయని, త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. మరోవైపు గార్జియస్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కోలీవుడ్ డెబ్యూ గురించి ఓ న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. సీతారామం సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన అందాల మృణాల్.. సీతామహాలక్ష్మిగా తెలుగు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న సినిమాతో అలరించింది. ప్రస్తుతం డెకాయిట్ తో పాటుగా అల్లు అర్జున్ - అట్లీ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. అలానే మరికొన్ని హిందీ చిత్రాలు అమ్మడి చేతిలో ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా ఓ తమిళ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో శింబు హీరోగా ఓ చిత్రం తెరకెక్కనుంది. అనే వర్కింగ్ టైటిల్ తో రూపొందనున్న ఈ రొమాంటిక్ డ్రామాలో మృణాల్‌ను హీరోయిన్ గా ఎంపిక చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని గురించే చర్చలు జరుగుతున్నాయనీ, అన్నీ సవ్యంగా జరిగితే ఈ సినిమాతోనే మృణాల్ ఠాకూర్ కోలీవుడ్ లో ఎంట్రీ ఇవ్వనుందని తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. త్వరలోనే మృణాల్ తమిళ సినిమాపై అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.

# 'వారణాసి' రిలీజ్ డేట్ ఇదేనా?



మహేష్ బాబు-రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న గ్లోబ్ ట్రాటింగ్ ప్రాజెక్ట్ 'వారణాసి'. ఈ సినిమా విడుదల తేదీపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వారణాసి నగరంలో కొన్ని హోర్డింగ్స్‌పై ఒక తేదీ దర్శనమివ్వడంతో, ఈ సినిమా విడుదల తేదీపై నెట్టింట ఆసక్తికర చర్చ మొదలైంది. ఇది సినిమా రిలీజ్ డేట్ అయి ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. 2027 ఉగాది పండగను లక్ష్యంగా చేసుకుని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారనే ప్రచారం మొదలైపోయింది. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'వారణాసి'. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శకధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ ఇది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపైనా పెద్ద ఎత్తున చర్చలు జరుపుతున్నాయి. ఈ నేపథ్యంలో వారణాసి వేదికగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై సోషల్ మీడియాలో ఓ న్యూస్ వైరల్ అవుతోంది. వారణాసిలోని మైదాగిన్‌లో 'ఏప్రిల్ 7, 2027' అనే డేట్ తో కొన్ని హోర్డింగ్స్ దర్శనమిచ్చినట్లుగా నెట్టింట కొన్ని ఫోటోలు చక్కర్లు కొడుతున్నాయి. అందులో ఎక్కడా 'వారణాసి' సినిమా పేరు మెన్షన్ చేయలేదు. అటు రాజమౌళి పేరు గానీ, ఇటు మహేష్ బాబు పేరు గానీ లేదు. కాకపోతే ఆ హోర్డింగుల బ్యాగ్రౌండ్ థీమ్ 'వారణాసి' సినిమాతో మ్యాచ్ అవుతుండటంతో.. ఇది మూవీ రిలీజ్ డేట్ అయ్యుంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. టైటిల్ కు తగ్గట్టుగానే అదే నగరంలో ఈ హోర్డింగ్స్ కనిపించడం దీనికి మరింత బలం చేకూరేలా చేసింది. 'వారణాసి' చిత్రాన్ని 2027లోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ప్రభాస్ - సందీప్ రెడ్డి వంగా



'స్పిరిట్' సినిమా విడుదల కోసం 2027 మార్చి 5వ తేదీని ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో వారణాసి సినిమా రిలీజుపై రూమర్స్ పుట్టుకొచ్చాయి. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చే ఏడాదే థియేటర్లలోకి తీసుకొస్తామని మరోసారి స్పష్టం చేశారు. అందుకే రాజమౌళి ఏప్రిల్ 7వ తేదీని ఖరారు చేశారేమో అని అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. హోర్డింగ్స్ పై కనిపిస్తున్న 2027 ఏప్రిల్ 7 బుధవారం ఉగాది పండగను సెలబ్రేట్ చేసుకోనున్నారు. 14న అంబేడ్కర్ జయంతి, 15న శ్రీరామ నవమి ఫెస్టివల్ హాలిడేస్ ఉన్నాయి. దీని ప్రకారం 12 రోజుల థియేట్రికల్ రన్ క్యాష్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. సినిమా బాగుంటే సమ్మర్ సీజన్ లో మరికొన్ని వారాలు తిరుగుండదు. అవన్నీ ఆలోచించే 'వారణాసి' సినిమాకి ఆ డేట్ ను ఫిక్స్ చేసి ఉంటారనే టాక్ నడుస్తోంది. ఇప్పటికైతే మేకర్స్ సైడ్ నుంచి దీనిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదు. అయితే రాజమౌళి ఏది చేసినా గ్రాండ్ గా ఉంటుంది. ఎక్కడ చూసినా అందరూ దాని గురించే మాట్లాడుకునేలా ప్లాన్ చేస్తుంటారు. 'వారణాసి' టైటిల్ రివీల్ చేయడానికే రామోజీ ఫిల్మ్ సిటీలో అతి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసిన మాస్టర్ మైండ్ జక్కన్న.. రిలీజ్ డేట్ ను అంత ఈజీగా బయటకు పొక్కనిస్తాడా? అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. త్వరలోనే దీనిపై క్లారిటీ ఇస్తారేమో చూడాలి.'వారణాసి' అనేది ఒక గ్లోబ్ ట్రాటింగ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ. ఇందులో మహేష్ బాబు సరసన ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్స్ పై దాదాపు రూ.1300 కోట్ల భారీ బడ్జెట్ తో కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విజయేంద్ర ప్రసాద్, ఎస్.ఎస్ కాంచి కథ అందిస్తుండగా.. ఎంఎం కీరవాణి సంగీతం సమకూరుస్తున్నారు.

# దీపికా స్థానంలో సాయి పల్లవి..?



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన సినిమా 'కల్కి 2898 ఏడీ'. దీని పార్ట్-2 కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పుడు సడన్ గా ఈ సినిమా నుంచి రెండు క్రేజీ గాసిప్స్ వినిపిస్తున్నాయి. అందులో ఒకటి షూటింగ్ గురించి అయితే, మరొకటి హీరోయిన్ గురించి. ఇందులో నిజమెంతనేది తెలియదు కానీ.. వచ్చే నెలలోనే సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ప్రభాస్ కాల్షీట్స్ కేటాయించినట్లు చెబుతున్నారు. మరోవైపు దీపికా పదుకునే స్థానంలో మరో స్టార్ హీరోయిన్ ని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది. రెబల్ స్టార్ ప్రభాస్ ఇటీవల సంక్రాంతికి 'ది రాజాసాబ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హారర్ ఫాంటసీ బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో వసూళ్లను రాబట్టలేకపోయింది. ఎన్ని కోట్లు కలెక్ట్ చేసింది? హిట్టా ఫట్టా? అనే చర్చలు పక్కన పెడితే.. దీని తర్వాత ఏంటి అనేదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఉన్నట్టుండి 'కల్కి 2' సినిమాకి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ప్రభాస్ ప్రస్తుతం హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ'.. సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' సినిమాల్లో నటిస్తున్నారు. 'రాజాసాబ్' రిజల్ట్ ని మర్చిపోడానికి వీలైనంత త్వరగా ఈ రెండు చిత్రాల నుంచి ఏదైనా ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరోవైపు 'సలార్ 2', 'కల్కి 2' ప్రాజెక్ట్స్ విషయంలోనూ క్లారిటీ ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇలాంటి టైంలో శ్రుతి హాసన్ బర్త్ డే సందర్భంగా బుధవారం (జనవరి 28) ఓ స్పెషల్ పోస్టర్ వచ్చింది. శౌర్యంగపర్వం కోసం, 'సలార్ 2' సెట్స్ లో తిరిగి అడుగుపెట్టడం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని చిత్ర బృందం పేర్కొంది. దీంతో ఒక్కసారిగా 'సలార్ 2' హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ లోకి వచ్చేసింది. మరోవైపు 'కల్కి 2' సినిమా గురించి ఒకేసారి రెండు గాసిప్స్ బయటకు వచ్చాయి. వచ్చే నెలలో ఈ చిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకురాబోతున్నారని, ఇందుకోసం ప్రభాస్ ఫిబ్రవరిలో 10 రోజులు కాల్షీట్లు కూడా కేటాయించాడని వార్తలు వస్తున్నాయి. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'డ్రాగన్' మూవీతో బిజీగా ఉన్నారు కాబట్టి, ముందుగా నాగ్ అశ్విన్ తో 'కల్కి 2898 ఏడీ' పార్ట్-2 పూర్తి చెయ్యాలని ప్రభాస్ నిర్ణయించుకున్నారట. అందుకే ప్రస్తుతం నటిస్తున్న రెండు సినిమాల మధ్యలో 'కల్కి 2'కి డేట్స్ ఇవ్వడానికి రెడీ అయ్యారని అంటున్నారు. అయితే ఇందులో హీరోయిన్ ఎవరు? అనేది ప్రశ్నార్థంగా మారింది. 'కల్కి 2898 ఏడీ' సినిమాలో దీపికా పదుకొణే కథానాయికగా నటించింది. అయితే క్రియేటివ్ డిఫరెన్సెస్ కారణంగా ఆమెను ఈ ఫ్రాంచైజీ నుంచి తప్పించారు. 'కల్కి 2'లో దీపికా భాగం కాదని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో ఆమె స్థానంలో ఎవరిని తీసుకుంటారు? అనే చర్చ నడిచింది. ఈ క్రమంలో పలువురు హీరోయిన్ల పేర్లు తెర మీదకు వచ్చాయి. ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్ స్టార్ట్ కాబోతోందని వార్తలు వస్తుండటంతో, హీరోయిన్ ని కూడా ప్రకటిస్తారేమో అనే టాక్ మొదలైంది. ఇందులో భాగంగా సాయి పల్లవి పేరు గట్టిగా వినిపిస్తోంది. 'కల్కి' సినిమాలో ఎస్‌యూఎమ్‌-80 అలియాస్ సుమతి అనే గర్భవతి పాత్రలో దీపికా పదుకొణే నటించింది. కథలో ఈమెది అత్యంత కీలక పాత్ర. మొదటి భాగంలో 'ప్రాజెక్ట్ కె' యొక్క ప్రెగ్నెంట్ ల్యాబ్ సబ్జెక్ట్ గా కనిపించింది. పార్ట్-2లో ఆమె కల్కికి జన్మనివ్వబోతోంది. అంటే దాదాపు రెండో భాగం కథంతా ఆ పాత్ర చుట్టూనే తిరుగుతుంది. అలాంటి బలమైన పాత్రను ఇప్పుడు సాయి పల్లవి అయితే మోయగలదని మేకర్స్ భావిస్తున్నారట.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com